

సింగరేణిలో పైరవీల జోరు

- హెచ్చుమీరుతున్న నాయకుల ఆగడాలు
- క్వార్టర్ల అలాట్మెంట్ మొదలు ప్రతీ పనిలో జోక్యం
- సీనియర్లను కాదని జూనియర్లకు అందలం
- నోరు మెదిపేందుకు జంకుతున్న అధికారులు

ప్రస్తుతం సింగరేణిలో అర్హతల కంటే రాజకీయ బలం ఉంటేనే పనులు అయ్యే పరిస్థితి నెలకొంది. పైరవీల కారణంగా సామాన్య కార్మికులు, అర్హతలున్న వారికి తీవ్ర నష్టం జరుగుతోంది. ప్రజాప్రతినిధుల వద్దకు సామాన్య కార్మికుడు వెళ్లలేని పరిస్థితి. అదే పలుకుబడి ఉన్న వాళ్లకు పెద్దపీట వేస్తున్నారు. ఈ కారణంగా సంస్థలో వ్యవస్థ మొత్తం దెబ్బతిం టుండగా, మీడియేటర్ వ్యవస్థ రూపు దిద్దుకుంటోంది.

సామాన్యులకు అందని న్యాయం

ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉన్న కార్మికులను చేరదీస్తున్న మధ్య వర్తులు నాయకుల పేరు చెప్పి దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో లైట్ జాబ్‌కు లక్ష వరకు వసూలు చేస్తూ సర్ఫేస్ అవకాశాలు కల్పి స్తున్నట్లు బహిరంగంగా ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా, రాజకీయ ప్రభావం చూపే కార్మికులపై చర్యలు ఉంటాయని, కంపెనీ స్టాండింగ్ ఆర్డర్‌లో స్పష్టం ఉంది. పైరవీలు చేసినట్లు రుజువైతే రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఈ నిబంధన ఆఫీసర్లకు సీరియస్‌గా ఉండేది. అయితే గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ హయాంలో సైతం అదే పద్ధతి కొనసాగడంతో సామాన్య కార్మికులకు న్యాయం జరగడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మంచిర్యాల, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి రాజకీయ చట్రంలో ఇరుక్కొని విలవిల్లాడుతోంది. సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతీ పనిలోనూ రాజకీయ జోక్యం రోజు రోజుకూ పెరుగుతోంది. నాయకుల అండదండలున్న కార్మికులు జూనియర్లు అయినా తమకు అనుకూలంగా పనులు చక్కబెట్టుకుంటున్నారు. సీనియారిటీతో సంబంధం లేకుండా విధుల్లో మార్పులు చేయించుకుంటున్నారు. దీంతో సీని యారిటీ ఉండి, అన్ని అర్హతలున్న కార్మికుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయా రైంది. పైరవీల కారణంగా అధికారి నుంచి కిందిస్థాయి కార్మికుడి వరకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా విధులు..

సింగరేణిలో సర్ఫేస్ పోస్టింగుల్లో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అండర్ గ్రౌండ్‌లో పని చేస్తూ అనారోగ్యం పాలైన వారు, సీనియర్లు సర్ఫేస్‌లో విధులు నిర్వహించేందుకు అర్హులు. వీరిని ప్రాజెక్టు అధికారి, జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో లైట్ జాబ్ పనుల్లో నియమించే వారు. ప్రస్తుతం ఆ నిబంధనలేవీ అమలు కావడం లేదు. పలుకుబడి ఉన్న వాళ్లను అందలం ఎక్కిస్తున్నారు. విధుల్లో చేరి రెండు, మూడు నెలలు గడవని జూనియర్లకు సైతం సర్ఫేస్ జాబ్‌లు విరివిగా లభిస్తుండటమే దీనికి నిదర్శనం. గతంలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కార్మికులకు లైట్ జాబ్ కోరుతూ అధికారులకు ఉత్తరాలు రాసేవారు. దానిని పరిశీలించిన అధికారులు తదుపరి చర్యల నిమిత్తం కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయానికి పంపేవారు. అక్కడ పరిశీలించిన ఉన్నతాధికారులు కార్మికుని స్థితిగతులు, ఆరోగ్యం వివరాలు పరిగణనలోకి తీసుకుని న్యాయం అనిపిస్తేనే సర్ఫేస్‌కు బదలాయిస్తూ ఆదేశాలు జారీ చేసేవారు. లేని పక్షంలో తిరస్కరిస్తూ మరికొంత సమయం పడుతుందని నేరుగా కార్మికునికే ప్రత్యుత్తం అందేది.

డిప్యుటేషన్ పేరుతో బదిలీలు

అండర్ గ్రౌండ్ కార్మికులను నేరుగా సర్ఫేస్‌కు బదిలీ చేసే వెసలుబాటు లేదు. అలా బదిలీ చేయాలంటే బలమైన కారణం ఉండాలి. దానికి భిన్నంగా డిప్యూటేషన్ పేరుతో సర్ఫేస్ బదిలీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అనేక మంది అర్హతలేని జూనియర్లు డిప్యూటేషన్ పేరుతో సర్ఫేస్ పోస్టులు కొట్టేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. డిప్యూటేషన్ అవకాశం మూడు నెలలకు మించి కల్పించరాదు. అలా కల్పిస్తే అది పర్మినెంట్ పోస్టింగ్ గానే పరిగణిస్తారు. అయితే సింగరేణిలో మాత్రం డిప్యూటేషన్ పేరుతో సంవత్సరాలుగా పాతుకుపోతున్న వారు అనేక మంది ఉన్నారు. ఒకవేళ పీఎం, జీఎం కార్యాలయాల్లో సిబ్బంది అవసరమైన పక్షంలో ఖాళీల వివరాలతో కూడిన నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. ఆయా పోస్టులకు సీనియారిటీ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ నుంచి వర్కర్లను ఎంపిక చేయాల్సి ఉంటుంది. అనా రోగ్యం బాగాలేని వారు కూడా ఈ పోస్టులకు అర్హులు. అయితే అందుకు భిన్నంగా పలుకు బడి ఉన్న కార్మికులకు పోస్టింగులు ఇస్తున్నారు. ఈ కారణంగా అర్హతలున్న సీనియర్ కార్మికులు, ట్రామర్, కోల్‌కట్టర్‌లు దశాబ్దా లుగా అండర్ గ్రౌండ్‌లోనే మగ్గాల్సి వస్తోంది. ట్రామర్, కోల్ కట్టర్ విధులను సంస్థలో అత్యంత ప్రధానమైనవిగా భావిస్తారు. ప్రస్తుతం ఆ పోస్టులకు విలువ లేకుండా పోయిందనే చెప్పాలి. అండర్ గ్రౌండ్ మైన్‌లో ఆయా పదోన్నతులు తీసుకునేందుకు జూనియర్లు ముందుకు రావడం లేదు. ప్రమోషన్ తీసుకుంటే అండర్ గ్రౌండ్‌లోనే మగ్గాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. అదే పలుకుబడి ఉపయోగిస్తే వెంటనే సర్ఫేస్‌కు వెళ్లవచ్చనే ఉద్దేశ్యంతోనే పదోన్నతులు వద్దనుకుంటున్నట్లు సమాచారం.

రాజకీయ జోక్యం తగ్గించాలి
రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి



సింగరేణిలో రాజకీయ జోక్యానికి స్వస్తి పలకాలి. మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతోంది. కనీస అర్హత లేని జూనియర్లు కూడా సర్ఫేస్ ఉద్యోగాలు అవలీలగా కొట్టేస్తున్నారు. సంస్థలో పని చేసే కార్మికుల్లో 50 శాతం మంది ఇదే కోవకు చెందిన వారు ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వ్యవస్థలో లోపాలను గుర్తించడం ద్వారా సంస్థ మనుగడకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సైనిక్ స్కూల్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

బెల్లంపల్లి, మార్చి 9: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బెల్లంపల్లి గురుకుల సీవోఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు శనివారం తెలిపారు. 6వ తరగతికి ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, ఇంటర్మీడియట్‌కు 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. బెల్లంపల్లి సీవోఈ పరీక్ష కేంద్రంలో 229 మంది 6వ తరగతికి, 233 మంది ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

పది పరీక్షలపై అవగాహన సదస్సు

బెల్లంపల్లి, మార్చి 9 : పట్టణంలోని సీవోఈ గురుకుల బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎర్ర సువర్ణ, నుందిల్ల రమేష్‌లు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, పరీక్ష సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శివ ప్రసాద్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

భీమారం, మార్చి 9: చెన్నూరు నుంచి భీమారం సమీపంలోని జోడువాగుల వరకు సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బోడెంకి చందు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ జోడువాగుల వద్ద ఉన్న ఇరుకు వంతెనతోపాటు ధ్వంసమైన రోడ్డుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూతన వంతెన, రోడ్డు నిర్మించాలని పాదయాత్ర చేపడుతున్నామన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం



ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావును సన్మానిస్తున్న రంగపేట ప్రజలు, సంఘమల్లయ్య పల్లెలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

ఏసీసీ, మార్చి 9: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో రూ.5.67 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 9వ వార్డు రంగంపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి పేదల గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని పేదలు 15 వేల మంది వరకు ఉంటారని, 4 ఏండ్లలో ఇల్లు లేని వారికి ప్రభుత్వం సొంతింటి కలను సాకారం చేస్తుందన్నారు. రాళ్లవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న లోలెవల్ కాజ్‌వే స్థానంలో హైలెవెల్ బ్రిడ్జిని ఏడాదిలోగా పూర్తి చేస్తామన్నారు. మార్చి నెల నుంచి గృహ విద్యుత్ వాడే అర్హులందరికి జీరో బిల్లు వస్తుందని, ఫిబ్రవరి వరకు ఉన్న పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. రూ.500 వంటగ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఇది వరకే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఎస్టీలు, దళితులు నివసించే అండాళమ్మ కాలనీ, రంగంపేటలో గృహ నిర్మాణ పథక లబ్ధిదారులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. మంచినీరు, రోడ్లు తదితర సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి మంచిర్యాల పట్టణాన్ని రానున్న రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎమ్మెల్యేను రంగపేట ప్రజలు సన్మానించారు.

కౌన్సిలర్ బొలిశెట్టి సునీత, మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, పట్టణాధ్య క్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి పెద్దపీట

నస్పూర్: మున్సిపాలిటీలోని వార్డుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీలోని 15వ వార్డు సంఘమల్లయ్య పల్లెలో రూ.5 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డీఎంఎఫ్‌టీ నుంచి రూ.4 కోట్ల నిధులు విడుదల అయ్యాయన్నారు. అన్ని వార్డుల్లో అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రాధాన్యం ప్రకారం ఒక్కొక్కటి అమలు చేస్తుందని, నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ చైర్‌పర్సన్ గెల్లు రజితమల్లేష్, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్, పట్టణ అధ్యక్షుడు సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్ దర్ని మధుకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ

- ముగిసిన శివరాత్రి జాతరలు
- వెనుదిరిగిన భక్తులు



వేలాలలోని మల్లికార్జున స్వామి, దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

జైపూర్, మార్చి 9: మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని వేలాలలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. శుక్రవారం గుట్టపైన గట్టు మల్లన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు శనివారం తెల్లవారుజామున గుట్ట కిందకు పయనమయ్యారు. గ్రామంలోని మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి ముందుగా గోదావరి పుష్కరఘాట్ వద్ద పుణ్యస్నానాలు ఆచరించి స్వామి దర్శనానికి ఆలయం వద్ద బారులు తీరారు. ఆయాప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బోనాలు వండి స్వామికి నైవేద్యం సమర్పించారు. కొందరు భక్తులు గొర్రె పిల్లలతో గోదారమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. గోదావరి సమీపాన భక్తులు తలనీలాలు సమర్పించారు. సుమారు 2 లక్షల మందికి పైగా భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకున్నట్లు ఆలయ ఈవో రమేష్ పేర్కొన్నారు. డీసీపీ అశోక్‌కుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు పోలీసులు కంట్రోల్‌రూంను ఏర్పాటు చేసి జాతర ప్రదేశాలను, రద్దీ ప్రాంతాలను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. గోదావరి ఒడ్డున స్నానాలు చేస్తున్న సమయంలో భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో సత్యనారాయణ జాతర పనులను పరిశీలిస్తూ గ్రామంలో పారిశుధ్య లోపం తలెత్తకుండా సిబ్బందితో చర్యలు చేపట్టారు. మంచిర్యాల, గోదావరిఖని, మంథని డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు నడిపించారు.

చెన్నూరు: మహాశివరాత్రిని పురస్కరించుకుని కత్తెరసాల గ్రామంలో మల్లికార్జునస్వామి ఆలయంలో జాతర కొనసాగుతుంది. శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు పోసి తీపి పదార్థాలతో స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేశారు. ఆలయం ఆవరణలో మహిళలు పూనకాలతో ఊగిపోయారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భాస్కర్‌రెడ్డి, మధుకర్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణరెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దపేట పావురాజేశ్వరస్వామి ఆలయం చుట్టు శివసత్తుల ప్రదక్షిణ

దండేపల్లి: యాదవ కులస్థుల ఆరాధ్యదైవమైన దండేపల్లి మండలం పెద్దపేట శివారులో పావురాజేశ్వరుడి(అల్లంల పావురాయుడుస్వామి) దేవాలయంలో శనివారం జాతర వైభవంగా జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం నుంచే గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి పావురాజేశ్వరుడిస్వామి దేవాలయానికి యాదవ కులస్థులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామికి ప్రత్యేక పూజ, జాగరణ చేశారు. పావురాజేశ్వరుడి స్వామికి ప్రత్యేక నైవేద్యాలు వండి ఆలయం చుట్టు ప్రదక్షణ చేసి సమర్పించారు. దేవతామూర్తులను గంగజలాభిషేకం పూజలు చేశారు. శివసత్తుల పూనకాలతో ఆలయం చుట్టు ప్రదక్షిణ చేశారు. యేటా శివరాత్రి తర్వాత పిల్లల పుట్టు వెంట్రుకలతోపాటు ఎత్తు బంగారం (బెల్లం) వేస్తారు. జాతరకు ఉమ్మడి జిల్లాతో పాటు జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది యాదవ కులస్థులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద పలు రకాల దుకాణాలు వెలిశాయి.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

జన్నారం: పొనకల్ మేజర్ గ్రామపంచాయతీలోని వీర్లగుట్టపై ఉన్న కేతేశ్వర కంకాలమ్మ ఆలయం ఆవరణలో శనివారం శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారీ భూమన్న స్వామి ఆధ్వర్యంలో కల్యాణం జరిగింది. మహేంద్ర సంఘం నాయకులు నర్సింగరావు, చిలువేరు నర్సయ్య, కొండయ్య, రాజన్న, నర్సయ్య, మల్లయ్య, కనకయ్య, సురేష్ పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏసీసీ, మార్చి 9: ఏసీసీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు చేపడుతున్నందున ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీనగర్, హైటెక్ సిటీ ఫీడర్ ప్రాంతాల్లో, సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కన్నెపల్లి: మండలంలోని జన్కాపూర్, కన్నెపల్లి, భీమిని, నాయకునిపేట సబ్‌స్టేషన్‌లలో మరమ్మతు కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ బాపు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రొఫెసర్‌కు అభినందన

బెల్లంపల్లి, మార్చి 9 : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రవీణ్‌కుమార్ హైద్రాబాద్‌లోని జాతీయ ఔషధ పరిశోధన విజ్ఞాన కేంద్రం (ఎన్ఐపీఈఆర్) వారు ఫిబ్రవరి 26 నుంచి మార్చి8 వరకు చేపట్టిన ఫ్యాకల్టీ ట్రైనింగ్‌లో పాల్గొన్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన జాతీయ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రవీణ్‌కుమార్ భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రవీణ్‌కుమార్‌ను శనివారం కళాశాలలో అధ్యాపకులు, కోఆర్డినేటర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అభినందించారు.

నేడు ఏబీఏపీ కాన్లేవ్ సదస్సు

శ్రీరాంపూర్, మార్చి 9 : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ(ఏబీఏపీ) కాన్లేవ్ సదస్సును జిల్లా కేంద్రంలోని కార్తికేయన్ ఆస్పత్రి కాన్ఫరెన్స్ హాల్లో ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు కొండు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా ఏబీఏపీ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్‌రావు హాజరవుతారని, అయ్యప్ప భక్తులు, జిల్లాలోని బ్రాంచీల సభ్యులు హాజరు కావాలని వారు కోరారు.

పార్టీ జెండా కూల్చివేసి స్థలం కబ్జా



కోమటిచేనులో జెండా గద్దె కూల్చి చేపట్టిన నిర్మాణం

కాసిపేట, మార్చి 9 : కాసిపేట మండలంలోని కోమటిచేను బస్టాండ్ వద్ద ఉన్న టీడీపీ గద్దెను కూల్చివేసి స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాన్ని చేపట్టడం వివాదానికి దారి తీసింది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక నాయకుడు పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహించి ఎన్నో పదవులు అలంకరించాడు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ జెండా గద్దెను నిర్మించారు. కాలక్రమంలో స్థలం విలువ భారీగా పెరగడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు జెండా గద్దెను కూల్చివేసి స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టాడు. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కాసిపేట ఎస్ఐగా ప్రవీణ్



కాసిపేట, మార్చి 9: కాసిపేట ఎస్ఐగా పనిచేసిన గంగారాం బదిలీపై కన్నెపల్లికి వెళ్లగా బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్ఐ ప్రవీణ్ కాసిపేటకు బదిలీపై వచ్చారు. గంగారాం రెండు సంవత్సరాలు కాసిపేట ఎస్ఐగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు.

ఎల్‌వోసీ అందజేత

దండేపల్లి, మార్చి 9: దండేపల్లి మండలం కాసిపేటలో నిరుపేద కుటుంబానికి చెందిన నల్లెల మల్లయ్య కుటుంబానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అండగా నిలిచారు. నల్లెల మల్లయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరగా వారిది పేద కుటుంబం కావడంతో, వైద్య ఖర్చుల కోసం స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి శనివారం వైద్య ఖర్చుల కోసం రూ. 2లక్షల ఎల్‌వోసీని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం త్రిమూర్తి ఉన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేయడం అహంకారానికి నిదర్శనం



మాట్లాడుతున్న టీఎన్‌జీవో సంఘం నాయకులు

ఏసీసీ, మార్చి 9: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఉద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం అహంకారానికి నిదర్శనమని టీఎన్‌జీవో నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ ఏసీ గదుల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇస్తున్నారని హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత వల్ల వేతనాలు, పెండింగ్ బిల్లుల కోసం ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఈ వ్యాఖ్యలు గత పాలకుల అహంకారణ ధోరణిని బహిర్గతపరిచాయన్నారు. జీవో నెంబరు 317 ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలను గత పాలకులు చిన్నాభిన్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకోవడాన్ని ఓర్వలేకనే ఉద్యోగులకు, రైతులకు మధ్య చిచ్చు పెట్టే విధంగా బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య, నాయకులు బాబురావు, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన మేఘనకు సన్మానం

కాసిపేట, మార్చి 9: దేవాపూర్ చెందిన గడ్డం మేఘన జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. ఇటీవల నిర్వహించిన ఇంట ర్వ్యూల్లో తొలి ప్రయత్నంలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన మేఘనను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి శనివారం హైద్రాబాద్‌లో సన్మానించారు. ఓరియంట్ సిమెంట్ కంపెనీ అధికారులు మేఘన, తల్లిదండ్రులను అభినందించారు.



మేఘనను సన్మానిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి **చందాదారులు** గా చేరాలనుకుంటున్నారా!

అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణిలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00
సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10

GLOBAL CINEMAS LLP


విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న స్కూల్ బస్సు

మందమర్రిటౌన్, మార్చి 9: పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు శనివారం స్థానిక అంగడి బజార్‌లో విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో స్తంభం విరిగిపోయింది. ఆ సమయంలో బస్సులో విద్యార్థులు ఎవరూ లేరు. ఒక్కసారిగా శబ్దం రావడంతో పాటు కరెంటు పోవడంతో ప్రజలు వచ్చి డ్రైవర్‌ను మందలించారు. సింగరేణి ఏరియా వర్క్‌షాప్ విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా విద్యుత్‌ను పునరుద్ధరించారు.

వేములవాడలో ముగిసిన మహాశివరాత్రి జాతర

వేములవాడ మార్చి 9: 'ఆపదమొక్కుల రాజన్న దయ ఉంచు.. వచ్చే సంవత్సరం జాతరకు మళ్లీవస్తాం' అంటూ రాజరాజేశ్వర స్వామి భక్తులు వేములవాడ నుంచి తిరుగు ముఖం పట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వరస్వామి దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాల కోసం వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు ఇళ్లకు తిరిగి వెళ్లారు. గురువారం ప్రారంభమైన ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు శనివారం ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఈశ్వర్ 70 - అత్తాపూర్ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఎస్‌2 సోమ - మల్లాపూర్ | సుధా - శాలిబండ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | లక్ష్మీనరసింహా - మియాపూర్ | షా షెహెన్‌షా - చింతల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

BHUVANESHWARI PICTURES

ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి



కంకర తేలిన రహదారి

మందమర్రిరూరల్, మార్చి 9: మండలంలోని ఆదిల్‌పేట నుంచి జైపూర్ ఎక్స్‌రోడ్డు రోడ్డు వరకు ఉన్న రహదారి కంకర తేలి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆదిల్‌పేట నుంచి 7 గ్రామాలను కలుపుతూ ఈ రహదారి గుండా ప్రజలు జైపూర్ వెళ్తుంటారు. నిత్యం సింగరేణి కార్మికులు, ప్రజలు, విద్యార్థులు రహదారిపై నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. కంకర తేలి గుంతలమయమై ఉండడంతో రాత్రిపూట ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి కింద పడడంతో గాయాలపాలవుతున్నారు. ఆదిల్‌పేట నుంచి ప్రారంభమైన రోడ్డు పొన్నారం, గుడిపెల్లి, కాన్కూర్, మిట్టపల్లి, రసూల్‌పల్లి, ముదిగుండ వయా జైపూర్ ఎక్స్‌రోడ్డు వరకు ఉంటుంది. రోడ్డంతా గుంతలమయంగా మారింది. అలాగే కల్వర్టులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని, రోడ్డును వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు వెడల్పు చేసి బీటీ రోడ్డు వేయాలని కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

-వంజరి వెంకటేష్, వెంకటాపూర్



ఆదిల్‌పేట నుంచి జైపూర్ ఎక్స్‌రోడ్డు వరకు వెళ్లే రహదారి గుంతల మయంగా కంకర తేలి అధ్వాన్నంగా ఉంది. ఈ రోడ్డుపై ప్రయాణించే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఒక్కోసారి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు వెడల్పు చేయడంతో పాటు నూతనంగా రోడ్డు వేయాలి. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి.

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



మరియు మీ అభిమాన థియేటర్లలో
SRI LAKSHMI PICTURES 9885291789

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm
తిరందాజ్ 70 - కరీంనగర్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | భవాని 70 - కొత్తకోట | రంగ 70 - వనపర్తి | భువనేశ్వరి 70 - విజా
విశ్వరూప 70 - కొత్తగూడెం | హరిహర 70 - జమ్మికుంట | సీతారామ 70 - ఇల్లందు | మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ | శ్రీనివాస 70 - ఆమనగల్

SUPER HIT నేడే చూడండి



ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.30am | మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.45pm | మంత్రామాల్ - అత్తాపూర్ 1.45pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.50pm
గలేరియా - పంజాగుట్ట 4.35pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.50pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
అట్రియమ్ - గచ్చిబౌలి 11.00am | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.15pm
ఎస్‌2 సోమ - మల్లాపూర్ 1.15pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.20pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.00pm | సినిమాస్ - బాలానగర్ 7.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm | సినిమాస్ - చందానగర్ 1.15pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.45pm
ఎస్‌2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల 70 - సూర్యాపేట్

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
తాళ్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00 | ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40 | ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30 | జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,7.45,11.00 | సినిమాస్ - బాలానగర్ 10.00,4.15,10.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.25,7.40,10.55 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.50,11.05 | లక్ష్మీనరసింహా - మియాపూర్ 10.15,4.30,7.40
గలేరియా - పంజాగుట్ట 10.05,1.20,7.35,10.50 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,7.45,11.00 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
బుకాప్ - హైటెక్‌సిటీ 9.50,1.05,7.45,11.00 | సుధా - శాలిబండ 10.00,1.40,4.25,10.50 | మూవీమ్యాక్స్ - అమీర్‌పేట 1.00,5.00,7.00
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.10,4.25,7.40,10.55 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,7.45,11.00 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,4.15,7.15,10.15
పివిఆర్ - ముసారాంబాగ్ 10.25,1.40,7.45,11.00 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.10,7.30,10.30 | స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,9.30

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
PVR సినిమాస్ - ముసారాంబాగ్ 10.55am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm
ఎస్‌2 70 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | భువనేశ్వరి 70 - విజా
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | శ్రీనివాస 70 - నర్సాపూర్
శ్రీనివాస - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
తిరందాజ్ 70 - కరీంనగర్ | శ్రీనివాస 70 - జగిత్యాల | అలంకార్ 70 - సూర్యాపేట్

SUCHIN CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.15am | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40am
PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.55am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.25am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

కొండగట్టు ఘాట్‌రోడ్డుపై ట్రాలీ ఆటో బోల్తా

● 11 మంది జిల్లా వాసులకు గాయాలు


ఘటనా స్థలంలో గాయపడిన భక్తులు

మల్యాల, మార్చి 9: జగిత్యాల జిల్లా కొండగట్టు ఘాట్‌రోడ్డుపై ట్రాలీ ఆటో శనివారం బోల్తా పడడంతో 11మంది గాయాలపాలయ్యారు. వాహనంలో పరిమితికి మించి ఉండడం, ఘాట్ రోడ్డుపై న్యూట్రల్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు అంజన్న దర్శనానికి మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం మ్యాదరిపేటకు చెందిన గందం జగన్ కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి కొండగట్టుకు వచ్చి బస చేశారు. శనివారం వేకువజామున అంజన్నను దర్శించుకున్నారు. అనంతరం కొండ దిగుతున్న క్రమంలో ఘాట్‌రోడ్డుపై ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న 12 మందిలో 11మందికి గాయాలయ్యాయి. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రుల్లో అర్వింద్, చంద్రయ్య, రాజేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారందరినీ చికిత్స కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

సీఐని కలిసిన నాయకులు

మందమర్రిటౌన్, మార్చి 9 : మందమర్రి సీఐగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన శశిధర్‌రెడ్డిని శనివారం సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు శనివారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ బ్రాంచీ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, నాయకులు దుర్గరాజ్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు ఉండాలి

భీమారం, మార్చి 9: భీమారం గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలని యువకులు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లను విడుదల చేస్తుందని తెలిపారు. గ్రంథాలయాల్లో సరైన పుస్తకాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అలాగే గ్రంథాలయం అపరిశుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అరుణ్‌కుమార్, నాగభూషణ్, నాగరాజు, మల్లేష్‌రాము, రమేష్, మధు తదితరులుపాల్గొన్నారు.

పలువురు ఎస్ఐల బదిలీ

ఏసీసీ, మార్చి 9 : కాళేశ్వరం జోన్ 1 పరిధిలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ ఐజీ శ్రీనివాస్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల ఎస్ఐ1గా పనిచేస్తున్న జగదీష్‌ను తాండూర్ ఎస్‌హెచ్‌వోగా బదిలీచేశారు. వీఆర్‌గా విధులు నిర్వహిస్తున్న జితేందర్‌సింగ్‌ను సీసీసీ నస్పూర్ ఎస్ఐ2గా బదిలీ చేశారు. సీసీఎస్ పెద్దపల్లి ఎస్ఐగా పనిచేస్తున్న స్వరూప్‌రాజ్‌ను దండేపల్లి ఎస్‌హెచ్‌గా, వీఆర్ రామగుండంగా పనిచేస్తున్న లక్ష్మీప్రసన్నను శ్రీరాంపూర్ ఎస్ఐ2గా బదిలీ చేశారు. నెన్నెల ఎస్‌హెచ్‌వోగా పనిచేస్తున్న శ్యాంపటేల్‌ను నీల్వాయి ఎస్‌హెచ్‌గా, నీల్వాయి ఎస్‌హెచ్‌వో సుబ్బారావును వీఆర్ రామగుండం బదిలీ చేశారు. మంచిర్యాల టౌన్ ఎస్ఐ 3గా పనిచేస్తున్న ప్రసాద్‌ను నెన్నెల ఎస్‌హెచ్‌వోగా, శ్రీరాంపూర్ వుమెన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ విజయ్‌కుమార్ భీమిని ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. కాసిపేట ఎస్‌హెచ్‌వో గంగారాంను కన్నెపల్లి ఎస్‌హెచ్‌వోగా, భీమిని ఎస్‌హెచ్‌వో ప్రశాంత్‌ను వీఆర్ రామగుండంగా బదిలీ చేశారు. కాటారం ఎస్ఐ2గా పనిచేస్తున్న సురేష్‌ను బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్ఐ2గా, బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ఐ2గా పనిచేస్తున్న ప్రవీణ్ కాసిపేట ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. జైపూర్ ఎస్‌హెచ్‌వో ఉపేందర్‌ను మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ1గా, భూపాలపల్లి వీఆర్ ఎస్ఐ శ్రీధర్‌ను జైపూర్ ఎస్‌హెచ్‌గా బదిలీ చేశారు. వీఆర్ రామగుండం ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను సీసీఎస్ మంచిర్యాల ఎస్ఐగా బదిలీ చేశారు. వీఆర్ రామగుండం ఎస్ఐ లక్ష్మణ్‌ను మంచిర్యాల టౌన్ ఎస్ఐ1గా బదిలీ చేశారు. దండేపల్లి ఎస్‌హెచ్‌వో నరేష్‌ను వీఆర్ రామగుండం ఎస్ఐగా, రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ 1గా పనిచేస్తున్న అనూషను మంచిర్యాల టౌన్ ఎస్ఐగా బదిలీ చేశారు. గోదావరిఖని ఎస్ఐగా పనిచేస్తున్న శరణ్యను మంచిర్యాల సీఎస్‌బీ ఎస్ఐగా బదిలీ చేస్తూ సీసీఆర్‌బీ రామగుండంకు అటాచ్ చేశారు.

చలివేంద్రం ప్రారంభం



కాసిపేట, మార్చి 9: కొండాపూర్‌యాపకు చెందిన దివంగత ఎంబడి మల్లయ్యశంకరవ్వల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎంబడి కిషన్ చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తీని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రత్నం ప్రదీప్, సత్తయ్య, శ్రీనివాస్, శేఖర్, భీమయ్య, ధర్మయ్య, మల్లేష్, రమేష్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీలో..

● సోలార్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి

● విద్యుత్ వాహనాలకు ప్రాధాన్యం ఇస్తున్న ఎస్టీపీపీ

పర్యావరణ హితం..


నీటిపై తేలియాడే ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్

ఎస్టీపీపీలో వాడుతున్న ఎలక్ట్రిక్ కార్

జైపూర్, ఫిబ్రవరి 21: జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ) అంచెలంచెలుగా ఎదుగుతోంది. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ప్రమాదకర స్థాయిలో కాలుష్యాన్ని వెదజల్లుతాయనే మాట నుంచి పర్యావరణహితంగా విద్యుత్ ఉత్పత్తి ఎలా సాధించాలనే ప్రణాళికలు చేస్తుంది. అందులో భాగంగా వివిధ దశల్లో నూతన సాంకేతికతను అనుసరిస్తూ ఉత్పత్తి వైపు అడుగులు వేస్తుంది.

● తగ్గిన కాలుష్యం

థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించడం ద్వారా ఎక్కువ కాలుష్యం వెలువడుతుంది. ప్రస్తుతం పవర్ ప్లాంట్‌లో 600 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు ఉండడంతో ఒక యూనిట్ నుంచి రోజుకు సరాసరి 13.6 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. అంత మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి కోసం రోజుకు 16 వేల టన్నుల బొగ్గు వినియోగిస్తున్నారు. దీంతో సల్ఫర్, కార్బన్, లెడ్ వంటి ప్రమాదకర వాయువులు వెలువడుతాయి. దీన్ని తగ్గించడానికి రూ.696 కోట్లతో ఎఫ్‌జీడీ (ఫ్లూగ్యాస్ డీలస్ఫరైజేషన్) యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో 2 వేల మిల్లీ గ్రాములు వచ్చే సల్ఫర్ డైయాక్సైడ్ 200 మిల్లీ గ్రాములకు తగ్గుతుంది. సిమెంటు పరిశ్రమలో వాడే జిప్సం అనే పదార్థం దీని ద్వారా ఉత్పత్తి కావడం వల్ల పర్యావరణంతోపాటు సంస్థకు ఆదాయం సమకూరుతుంది. ఈ ప్లాంట్ వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి పూర్తవుతుంది.

● తగ్గనున్న కార్బన్ డైయాక్సైడ్

ఎస్టీపీపీకి ప్రధాన ముడిసరుకైన బొగ్గు సమీపంలో సీహెచ్‌పీ నుంచి నిత్యం రైల్వే వ్యాగన్‌ల ద్వారా వస్తుంది. మొదట్లో 2016 డిసెంబరులో రోజుకు 500 లారీల ద్వారా బొగ్గు తరలించేవారు. సరాసరి ఏడాదికి 13,870 టన్నుల కార్బన్ డైయాక్సైడ్ ఉత్పత్తి అయ్యేది. 2018 ఆగస్టు నుంచి రైలు మార్గం అందుబాటులోకి రావడంతో బొగ్గు రవాణాకు వాడే డీజీల్ ఇంజన్ ద్వారా యేటా 1500 టన్నులకు కార్బన్‌డైయాక్సైడ్ తగ్గింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎస్టీపీపీకి సంబంధించిన 37 కిలోమీటర్ల రైల్వే లైను రూ.23.83 కోట్లతో ఇటీవల విద్యుద్దీకరణ చేశారు. దీంతో ఎలాంటి కర్బన ఉద్గారాలు లేకుండా బొగ్గు రవాణా చేయడం ద్వారా టన్నుకు రూ.32 కలిసి రానుంది. ఎస్టీపీపీ లో రోజు 3,700 టన్నులతో కూడిన ఒక వ్యాగన్ చొప్పున రోజుకు 5 వ్యాగన్‌లు ప్లాంట్‌కు వస్తుంటాయి.

● ఎస్టీపీపీలో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్

సూర్యరశ్మి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయాలని భావించిన సింగరేణి యాజమాన్యం భారీస్థాయిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది. ఎస్టీపీపీలో 25 మెగావాట్ల ప్లాంట్లు ఏర్పాటు చేసింది. 10 మెగావాట్ల ప్రాజెక్టు నేలపై, 5 మెగావాట్లు నీటిపై తేలియాడే ప్లాంట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేపట్టింది. మరో 10 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇందుకోసం రూ. 125 కోట్లు ఖర్చు చేస్తుండగా ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి సాధించాలనే ఉద్దేశ్యంతో గ్లాస్ టూ గ్లాస్ ఫోటో వోల్టిక్ సౌరఫలకాలను వాడి ఎలాంటి అదనపు భూసేకరణ వాయుకాలుష్యం లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది.

● ఖర్చు..కాలుష్యం తగ్గించేలా..

ప్లాంటు లోపల అధికారుల అవసరాలు, కార్యాలయం పనులకు వినియోగించే వాహనాలను పర్యావరహణితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో ప్రయోగాత్మకంగా మూడు కార్ల కోసం టెండర్లు పిలువగా ప్రస్తుతానికి రెండు ఈవీ కార్లను ఈఅండ్‌ఎం సత్యనారాయణ ఇటీవల ప్రారంభించారు. ప్రస్తుతం ఎస్టీపీపీలో అన్ని విభాగాల్లో కలిపి 50 వరకు అద్దె వాహనాలు నడుస్తున్నాయి. అందులో 30 వరకు కార్లు, బొలేరో వాహనాలే ఉన్నాయి.

ఈవీ వాహనాల ఏర్పాటుతో వాటి యాజమానులతోపాటు కంపెనీకి లాభం కలుగుతుంది. ప్రస్తుతం డీజీల్‌తో నడిచే కారు, బొలేరో వంటి వాహనాలకు కనీసంగా రూ.80 వేల వరకు చెల్లిస్తుంది. ఈవీ వాహనాలకు ఎస్టీపీపీయే చార్జింగ్ సౌకర్యం కల్పించి నెలకు రూ.60 వేల వరకు అద్దె చెల్లించనుంది. దీంతో ప్రతి వాహనంపై రూ. 20 వేల వరకు సంస్థకు లాభం చేకూరుతుండగా వాటి యజమానులకు నిర్వహణ ఖర్చులు తగ్గనున్నాయి. కాలుష్యం తగ్గించేందుకు ప్రస్తుతం రెండు వాహనాలు ఏర్పాటు చేశామని ఎస్టీపీపీ ఈడీ బసివిరెడ్డి తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఈవీ వాహనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న మున్సిపల్ కార్మికులు

ఏసీసీ, మార్చి 9: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుకు సంఘం గౌరవాధ్యక్షుడు రామగిరి బానేష్‌తో కలిసి కార్మికులు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ వయస్సు పైబడిన, అనారోగ్యం బారిన పడిన వారి స్థానంలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జి ఉన్న కార్మికులకు డ్రైవర్ స్కేల్ కల్పించాలన్నారు. ఎన్నో ఏండ్లుగా కార్మికులు చాలీ చాలని వేతనాలతో విదులు నిర్వహిస్తున్నారని, వేతనాలు పెంచాలని కోరారు. కార్మికులు నర్సయ్య, నవీన్, శ్రీనివాస్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య తీర్చాలని రైతుల నిరసన


పొలంలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

నెన్నెల, మార్చి 9: విద్యుత్ సమస్య తీర్చాలని గొళ్లపల్లి రైతులు శనివారం పంట పొలాల్లో ఆందోళనకు దిగారు. అధికారుల నిర్లక్ష్యంతో 80 ఎకరాల్లో పొలాలు ఎండి పోతున్నాయన్నారు. లోఓల్టేజీ, తరచుగా కరెంటు సరఫరా నిలిచిపోవడంతో మోటార్లు నడవడం లేదన్నారు. పంట ఎదుగుతున్న కీలక దశలో నీళ్లు లేక పొలాలు నెర్రెలు బారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌తో 20 మోటార్లకు సరఫరా చేస్తున్నారని, లోడ్ సరిపోక ఫ్యూజులు పోతున్నాయని చెప్పారు. వారం రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే మళ్ళీ 100 కేవీ ట్రాన్స్‌ఫార్మరే పెట్టారని పేర్కొన్నారు. లోడ్ డివైడ్ చేసి మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు రైతులతో మాట్లాడారు. కెపాసిటర్లు పెట్టుకోవాలని సూచించారు. ఇకపైన సమస్య రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

రైతు బీమా..అన్నదాతకు ధీమా

- పథకం కొనసాగింపునకు ప్రభుత్వం భరోసా



వాంకిడి, మార్చి 9: వ్యవసాయంపై ఆధారపడ్డ అన్నదాతల కుటుంబాలకు రైత బీమా పథకం చేదోడుగా నిలుస్తోంది. పెద్ద దిక్కు అకస్మాత్తుగా ఏదైనా కారణంతో చనిపోతే ఆ కుటుంబమంతా రోడ్డన పడుతుంది. ఏమీ చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. ఇలాంటి వారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేసింది. అన్నదాతకు అత్యంత ప్రయోజనకారిగా నిలిచిన రైతు బీమా పథకం కొనసాగించేందుకు కొత్త ప్రభుత్వం ముందుకు వచ్చింది. కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని యాంత్రీకరణ పథకంగా కొనసాగిస్తూ. రూ. 1500 కోట్లు కేటాయించడంతో వచ్చే ఏడాది కూడా రైతు బీమా పథకం పై రైతులో దీమా ఏర్పడింది. జిల్లాలో ఇప్పటివరకు 2469 మంది బాధిత కుటుంబాలకు రూ. 12345 కోట్లు పరిహారం అందించారు.

● అర్హులకు జమ..

రైతు కుటుంబంలో యజమాని మరణిస్తే ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు 2018 ఆగస్టు 18 నుంచి దీన్ని అమలు చేస్తున్నారు. రైతులు బీమా సౌకర్యం పొందడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉంటే వెంటనే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది. బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల సాయం అందుతుంది. రైతు మరణించిన వారం పదిరోజుల్లో ఏఈవోలు మరణ ధ్రువపత్రాలు, ఆధార్, నామినీ ఆధార్‌తో సహా అన్ని దస్త్రాలు సేకరిస్తారు. వాటిని బీమా పోర్టల్‌లో నమోదు చేస్తారు. రైతుది ఏ రకమైన మరణమైనా బీమా పరిహారం అందుతుంది. ఈ పరిహారాన్ని నామినీ ఖాతాలో జమచేస్తారు. ఏటా ఆగస్టులో రైతు ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుంది. ఏటా ప్రీమియం ధర మారుతుఉంటుంది. 2021లో రూ. 4110, 2022లో రూ. 3829, ప్రస్తుతం సంవత్సరంలో రూ. 3600 ఉంది. వచ్చే ఆగస్టు 2024లో ఎల్ఐసీ ఎంత నిర్ణయిస్తుందో ప్రభుత్వం అంత ప్రీమియం రైతుల తరపున చెల్లిస్తుంది. రైతులు ఆధార్ యూఐడీఏఐ పోర్టల్ అనుసరించి 18 నుండి 59 ఏళ్ల వయసు ఉండాలి. రైతుకు పావు ఎకరం నుంచి ఎంతైనా వ్యవసాయ భూమి పట్టా అయి ఉండాలి. ఏటా ఆగస్టులో రెన్యూవల్ చేయాలి. అన్ని దస్త్రాలు సరిగా ఉంటే పదిహేను రోజుల నుండి నెల రోజుల్లో బీమా జమఅవుతుంది.

- జిల్లాలో అమలు తీరు ఇలా..

సంవత్సరం	లబ్ధిదారులు	ప్రయోజనం పొందిన మొత్తం రూ. కోట్లలో
2018	375	18.75
2019	411	20.55
2020	537	26.85
2021	424	21.20
2022	462	23.10
2023	260	13.00

అర్హత ఉంటే రూ. 5 లక్షల సాయం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం కింద 18 నుంచి 59 ఏళ్లలోపు ఉన్న రైతులకు ప్రయోజనం పొందే వీలుంది. రైతు అకాల మరణం చెందితే ఆధార్‌కార్డు, మరణ ధృవపత్రం, బ్యాంకు ఖాతాతోపాటు నామినీ పత్రాలు అందిస్తే రూ. 5 లక్షల పరిహారం ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటాం. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- మిలింద్‌కుమార్, వ్యవసాయ అధికారి, వాంకిడి





ప్రొటోకాల్ రగడ

- కేజీబీవీ అదనపు గదుల ప్రారంభోత్సవానికి హాజరు కాని ఎమ్మెల్యే
- వేచి చూసి ప్రారంభించిన జడ్పీ చైర్మన్ కోనేరు


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన్, ఎంపీపీ


గ్రామంలో ఓ చోట కూర్చున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

సిర్పూర్(టి), మార్చి 9: మండల కేంద్రంలో రూ.2.05 కోట్లతో నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాల, కళాశాల అదనపు గదుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో శనివారం ప్రొటోకాల్ రగడ వివాదానికి దారి తీసింది. దీంతో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అలక చెంది ప్రారంభోత్సవానికి హాజరు కాలేదు. సుమారు మూడు గంటల పాటు వేసి చూసి విద్యార్థులకు ఇబ్బందులు కలగవద్దని జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎంపీపీ సువర్ణ, ఎంపీటీసీలు సోహెల్ అహ్మద్, తుకారాం, వైస్ ఎంపీపీ సత్యనారాయణ అదనపు గదులను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముందు కార్యాస్థలానికి జడ్పీ చైర్మన్, ఎంపీపీ తదితరులు రెండో గేటు వద్ద వచ్చి నిలబడ్డారు. ఎండ ఉందని రెండో గేటు వద్ద ఉన్న రిబ్బన్‌ను ఇంజనీరింగ్ అధికారులు తొలగించి వారిని హాల్‌లో కూర్చోబెట్టారు. ఈ విషయాన్ని బీజేపీ కార్యకర్తలు గమనించి ఆందోళన చేశారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు వస్తుండగా ఆయన దగ్గరకు వెళ్లి ఇంజనీరింగ్ అధికారులు ప్రొటోకాల్ పాటించకుండా రిబ్బన్ తొలగించి జడ్పీ చైర్మన్‌ను ఎలా లోనికి పంపిస్తారని ఆయనకు వివరించారు. ఎమ్మెల్యే ప్రారంభోత్సవానికి రాకుండా సమీపంలో గల ఓ వ్యక్తి ఇంట్లో మూడు గంటల పాటు కూర్చున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు తప్పు చేశారని అన్నారు. తాను రానని మరో తేదీ ప్రకటించినట్లయితే వస్తానని తెలిపారు. ఈ విషయమై అధికారులు తమ వల్ల తప్పు జరిగిందని, క్షమించాలని చెప్పారు. ఎమ్మెల్యే దానికి నిరాకరించారు. ఎమ్మెల్యే కోసం ప్రారంభోత్సవం గది వద్ద వేచి చూసిన జడ్పీ చైర్మన్ కృష్ణారావు, ఎంపీపీ సువర్ణలు ప్రారంభోత్సవం చేసి అక్కడి నుంచి వెళ్లి పోయారు. ఎస్సై దీకొండ రమేశ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముందుకు సాగని పనులు

- మినీ ట్యాంక్‌బండ్ పనులపై నిర్లక్ష్యం
- ఎల్లమ్మ చెరువును పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని మండలవాసుల వినతి


అభివృద్ధికి నోచుకోని ఎల్లమ్మ చెరువు

రెబ్బెన, మార్చి 9: మండలంలోని ఎల్లమ్మ చెరువును మిని ట్యాంక్ బండ్‌గా మారుస్తామన్న నేతల మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. 2015లో ఎల్లమ్మ చెరువులో మిషన్ కాకతీయ పనుల ప్రారంభోత్సవానికి హాజరైన అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ఎల్లమ్మ చెరువును మినీ ట్యాంకు బండ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు. కాగా సుమారు తొమ్మిదేళ్లు కావస్తున్నా అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న చెరువును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. కట్టపై పూల మొక్కలు నీడనిచ్చే చెట్లను పెంచితే పచ్చదనంతో పాటు ప్రజలకు ఆహ్లాదకం అందే అవకాశాలున్నాయి. ఎల్లమ్మచెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు ఇరిగేషన్ అధికారులు సుమారు రూ.7 కోట్లతో ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం తిరస్కరించింది. ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనల్లో ఎల్లమ్మ చెరువు కట్టను విస్తరించడంతో పాటు కట్టపై సెంట్రల్ లైటింగ్ తారు రోడ్డు, కట్టకు ఇరువైపులా చెట్లు, వాటి కింద ప్రజల సేద తీరేందుకు సీటింగ్ అక్కడక్కడ కూర్చునేందుకు వీలుగా గడ్డి మ్యాటింగ్ వంటి పనులు పొందుపర్చారు. కాగా అప్పట్లో నియోజకవర్గానికి ఒక మినీ ట్యాంకుబండ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో మండలానికి నిరాశే ఎదురైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు చేయాలని కోరుతున్నారు.

టీయూటీఎఫ్ మండల కార్యవర్గం

పెంచికలపేట, మార్చి 9: పెంచికలపేట మండల టీయూటీఎఫ్ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు శాంతికుమార్, భానుప్రకాష్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా శ్రీధర్, అధ్యక్షుడిగా అశోక్ చందర్, సహ అధ్యక్షులుగా తిరుమల్‌గౌడ్, సుజాత, ప్రధాన కార్యదర్శిగా గణేష్, సంయుక్త కార్యదర్శిగా శాంతి స్వరూప్, ఆర్షియసుల్తానా, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, కార్యదర్శులుగా శేఖర్, విజయ్‌కుమార్, అరుణను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు.

నేడు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 9: జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో 6వ తరగతిలో, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నామని పరీక్షా సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో ఒక్క కేంద్రం మాత్రమే ఏర్పాటు చేశామని, విద్యార్థులు సమయానికి చేరుకోవాలని సూచించారు.

బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

- జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్

ఆసిఫాబాద్, మార్చి 9: జిల్లాలో సీసీఐకు పత్తి విక్రయించిన రైతులు తమ బ్యాంకు, పోస్టాఫీసు ఖాతాలకు ఆధార్ తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి గజానంద్ తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతా ఆధార్‌తో అనుసంధానం కానీ పక్షంలో పత్తి అమ్మిన డబ్బులు జమ కావన్నారు. ఇప్పటికే పత్తి అమ్మిన డబ్బులు జమ కాని రైతులు తక్షణమే పోస్టాఫీసు అయితే తమ పాన్‌కార్డు, ఆధార్ కార్డు తీసుకుని సమీపంలోని శాఖలో సంప్రదించాలని చెప్పారు. బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా లేనట్లయితే యాక్టివ్ చేసుకోవాలన్నారు. వివరాలకు కార్యాలయ పని వేళల్లో ఆసిఫాబాద్ మార్కెట్‌కమిటీ 7330733437, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ 7330733462 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పూలాజీబాబా బోధనలు ఆచరించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

జైనూర్, మార్చి 9: పూలాజీబాబా బోధనలు ఆచరించాలలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మండలంలోని పట్నాపూర్ సిద్దేశ్వర్ సంస్థాన్‌లో శనివారం నిర్వహించిన మహా శివరాత్రి ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పూలాజీబాబా జన్మదిన వేడుకలను అధికారికంగా నిర్వహించిందని చెప్పారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడువాలని చెప్పారు. అనంతరం పూలాజీబాబా తనయుడు ఇంగ్లే కేశవ్‌రావ్ మాట్లాడుతూ మొదట పట్నాపూర్‌లో ఒకే ఒక ధ్యాన మందిరం ఉండేదని న్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 200 ధ్యాన మందిరాలు నెల కొల్పామని వివరించారు. కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్, మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే ఉత్తంరావ్ ఇంగ్లే, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్‌రావ్, వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో యువతకు మానసికోల్లాసం

వాంకిడి, మార్చి 9: యువతకు క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జడ్పీటీసీ అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల విజేతలకు శనివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని చెప్పారు. ఓటమి పాలైన వారు నిరుత్సాహ పడకూడదని చెప్పారు. మరో ప్రయత్నంలో గెలుపు సాధించే అవకాశం ఉందన్నారు. క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. మండలంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎల్లవేళలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన సోనాపూర్ జట్టుకు మొదటి బహుమతి, వెల్గి జట్టుకు రెండో బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో డీఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాపిడి శ్రావణి, కార్యదర్శి కార్తిక్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ గాదే ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకుడు ముండె దీపక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, మాలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు గుర్నులే మెంగాజీ, డివైఎఫ్ఐ మండల నాయకులు దుర్గం నిఖిల్, శ్రీకాంత్, దుర్గం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం


మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్, మార్చి 9: పట్టణంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మహిళా ఉద్యోగులను హెచ్‌ఎం నారాయణమూర్తి, ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు కిరణ్, మధుసూదన్, సంతోష్, శ్రీనివాస్, వినేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావొద్దు


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 9: విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 2.30 కోట్ల రూపాయల సమగ్ర శిక్ష నిధులతో అదనపు గదులు, ల్యాబొరేటరి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీలో డ్రైనేజీ సమస్య కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా, వైస్ చైర్మన్ రాజేందర్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సిద్ధిఖీ, బీజేపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వివాహాలతో పేదలకు చేయూత

సిర్పూర్(యు), మార్చి 9: సామూహిక వివాహాలు చేపట్టడం వల్ల పేదలకు ఆర్థికంగా భారం పడకుండా ఉంటుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. సిర్పూర్(యు) మండల పరిధిలో గల సంత్ సురోజీబాబా మహాగాం ఆశ్రమంలో ఏటా పేదలు ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకుండా వివాహాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే నూతన జంటలకు పుస్తెలు, మంగళ సూత్రాలు అందజేశారు. పేద ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావ్, మాజీ వైస్ చైర్మన్ సెడ్మకీ సీతారాం, సహకార చైర్మన్ కెంద్రే శివాజీ, మాజీ సర్పంచ్ ఆత్రం పద్మబాయి, బీఆర్ఎస్ మండల నాయకులు కిషన్ మహరాజ్, ఆత్రం భీంరావ్, సురోజీబాబా కమిటీసభ్యులు మేస్రాం భూపతి, ఆత్రం రాజేశ్వర్, ఆత్రం ఆనంద్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

'మెగా' ఆశలు



డీఎస్సీ ప్రకటనతో నిరుద్యోగుల్లో ఉత్సాహం

జిల్లాలో 341 ఉపాధ్యాయ పోస్టులు

శిక్షణ తీసుకుంటున్న యువత

బెజ్జూరు, మార్చి 9: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రకటన విడుదల చేయడంతో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని అభ్యర్థుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆరేళ్ల అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. గత ప్రభుత్వం టెట్ నిర్వహించి ఫలితాలు వెల్లడించగా ఆగస్టులో ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసి దరఖాస్తులు స్వీకరించినా నియామకాలు చేపట్టలేదు. దీంతో అభ్యర్థులు నిరాశ చెందారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా డీఎస్సీ ప్రకటన విడుదల చేయడంతో ఊరట లభించింది. గత ప్రకటనతో పోలిస్తే ఈసారి జిల్లాలో పోస్టుల సంఖ్య పెరగడంతో వారిలో ఆనందం వ్యక్తమ వుతోంది. ఎస్జీటీ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్ పోస్టుల సంఖ్య కూడా పెరిగాయి. ఈ ప్రకటనతో దివ్యాంగల బాలల కోసం స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను భర్తీ చేస్తుండటం విశేషం. అయితే కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు మొత్తం 341భర్తీ చేస్తుం డగా, ఇందులో ఎస్ఏ-62, ఎస్జీటీ-234, ఎల్‌పి-25, పీఈటీ-2, ఎస్ఏ స్పెషల్-3, ఎస్జీటీ స్పెషల్-15 పోస్టులు భర్తీ కానున్నాయి. అయితే జిల్లాలో ఎస్జీటీ పోస్టులు పూర్తి స్థాయిలో భర్తీ అవుతుండగా ఎస్ఏ పోస్టులు మాత్రం 30 శాతం మాత్రమే భర్తీ చేస్తున్నారు. మిగితా 70 శాతం పోస్టులను ప్రమోషన్ పద్దతిలో భర్తీ అవుతుంటాయి. 30శాతం పోస్టులు డైరెక్టుగా భర్తీ చేస్తారు.

కొత్తగా స్పెషల్ ఎడ్యుకేటర్..

ఈసారి నిర్వహించే డీఎస్సీ ద్వారా జిల్లాలోని పాఠశాలల్లో కొత్తగా స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. గత ప్రభుత్వాలు పాఠశాలల్లో ఈ పోస్టుల నియామకాలు వదిలేశారు. ప్రభుత్వ పాఠశా లల్లో దివ్యాంగ విద్యార్థులు చాలా మంది ఉన్నారు. ప్రత్యేక శిక్షణ పొం దిన ఉపాధ్యాయులతో వారికి విద్యాబోధన చేస్తే బాగుంటుందని భావించిన ప్రభుత్వం స్పెషల్ ఎడ్యుకేటర్స్‌ను నియమిస్తోంది. జిల్లాలో స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులు 18 భర్తీ కానున్నాయి.

ఆరేళ్ల నిరీక్షణకు తెర..

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 341 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కానున్నాయి. ఆరేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేని కారణంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడుతున్నాయి. ఫలితంగా ప్రవేశాలపై ప్రభావం పడుతోంది. 2017లో టీఆర్టీని నిర్వహించిన అనంతరం ఇప్పటికీ మళ్లీ నిర్వహిం చలేదు. అప్పటి నుంచి ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు ప్రకటన జారీ అవుతుందనే ఆశతో అభ్యర్థుల సంఖ్య పెరుగుతూనే ఉంది. డీఎస్సీకి హాజరయ్యే వారు టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంది. ఇప్పటికే జిల్లాలో టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు 10వేలకు పైగా ఉన్నట్లు విద్యా శాఖ గుర్తించింది. మెగా డీఎస్సీ రాసేందుకు జూలై ఒకటో తేదీ 2023నాటికి 18ఏళ్లు నిండి 46ఏళ్లలోపు ఉన్నవారు అర్హులుగా ప్రకటించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు చేసుకోవాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

పోస్టులు పెంచడం సంతోషకరం..

సింధుజ, బెజ్జూరు



పోస్టులు పెంచడం సంతోషంగా ఉంది. ఎలాంటి చిక్కులు లేకుండా పరీక్షలు పూర్తి చేయాలి. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి బడికి వెళ్లేలా చూడాలి. ప్రస్తుతం ఎస్జీటీ కోసం ప్రిపేర్ అవుతున్నాను.

ప్రభుత్వ ప్రకటన హర్షణీయం..

శోభారాణి, బెజ్జూరు



ఆరేళ్లుగా ప్రభుత్వం విడుదల చేసే డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నాం. ఎట్టకేలకు ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ప్రకటన జారీ చేయడం హర్షణీయం. ఎలాగైనా ఈసారి డీఎస్సీలో కొలువు సాధించాలి. ప్రస్తుతం ప్రభుత్వ ఆశ్రమ గిరిజన పాఠశాలలో సీఆర్టీగా పని చేస్తున్నాను.

పుస్తకాలతో కుస్తీ..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డీఎస్సీతో పాటు గ్రూపు-1, గ్రూపు-2 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయడంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. దీంతో నిరుద్యోగ అభ్యర్థులు వివిధ మార్గాల్లో కోచింగ్ తీసుకుంటూ పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. గత కొద్దేళ్లుగా ప్రభుత్వ పరంగా ఎలాంటి ఉద్యోగ ప్రకటన లేకపోవడంతో నిరుద్యోగులు కొంత నిరాశకు లోనయ్యారు. అయితే రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఉద్యోగ నియామకాలపై దృష్టి సారించింది. దీంతో నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వ కొలువు సాధించేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. కొంత మంది అభ్యర్థులు గత కొంత కాలంగా వివిధ ఉద్యోగాల కోసం హైదరాబాద్ వంటి పట్టణాల్లో కోచింగ్ తీసుకుంటున్నారు.



ఆలయాల్లో భక్తుల పూజలు

- జాతర ముగింపు రోజు పెద్ద ఎత్తున రాక

- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు


బెజ్జూరులో భక్తుల సందడి

బెజ్జూరు, మార్చి 9: జిల్లాలోని పలు ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతరలో రెండో రోజు శనివారం భక్తజనంతో పోటెత్తింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి రంగనాయక శివాయలం, హనుమాన్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు ఆలయాల వద్ద తులాభారం నిర్వహించారు. జాతరకు మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు తరలి వచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

చింతలమానేపల్లి: మండలంలోని కర్జవెల్లి పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉన్న ముసలమ్మ గుట్టపై పురాతన శివాలయం మహాశివరాత్రి సందర్భంగా రెండో రోజు శనివారం భక్తులతో కిటకటలాడింది. ఉదయం నుం చి ఆయలంలో జ్యోతిప్రజ్వలన, పుణ్యాహవచనం, గణపతి పూజ చేయడంతో పాటు పార్వతి పరమేష్వరులకు కల్యాణం నిర్వహించారు. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

పెంచికలపేట: మండలంలోని ఎల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జాతరలో రెండో రోజు శనివారం భక్తజనంతో పోటెత్తడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి వీరభద్ర సమేత భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చర్యలు చేపట్టారు. బీజేపీ నాయకులు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

ఆసిఫాబాద్ రూరల్: పట్టణంలోని సందీప్‌నగర్‌లోని శివాలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొన ఉపవాసాలు విరమించే వారి కోసం ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అంతకు ముందు ఆలయ అర్చకుడు తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యకరమంలో ఆలయ కమిటీ చైర్మన్ విజయ్, నర్సింహాస్వామి, నాగరాజు, శంకర్, అశోక్, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రలోని శివాలయం ప్రాంగణంలో శనివారం మహాశివరాత్రి జాతర కొనసాగింది. రెండో రోజుకూడా ప్రజలు జాతరకు తరలి వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాల నుంచి జాతరకు తరలిరావడంతో ప్రజలతో కిటకిటలాడింది.

కౌటాల: మండలంలోని తాట్‌పల్లి వార్ధా నది మధ్యలో గల హనుమాన్ ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. శివరాత్రి పర్వదినంన ఉపవాసం ఉండి రెండో రోజు శనివారం నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలు విడిచారు. తెలంగాణ, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో పాటు వార్ధా నదిలో స్నానాలు ఆచరించడంతో జనసంద్రంగా మారింద. ఈ సందర్భంగా మహారాష్ట్ర ఎమ్మెల్యే సుభాష్ దోటే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఎడ్లబండ్లపై భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ చైర్మన్ దత్తు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.


పెంచికలపేటలో క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు


చింతలమానేపల్లిలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు


కౌటాలలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మట్కా ఆడుతున్న ఇద్దరిపై కేసు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 9: కాగజ్‌నగర్‌లో మట్కా ఆడుతున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు సీఐ శంకరయ్య తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఎండి షాహీద్, మరో బాలుడు తమ సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ మట్కా ఆడుతుండగా ఎస్సై కళ్యాణ్ పట్టుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి 2 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాల బారిన పడకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు.

రెవెన్యూ మంత్రిని కలిసిన కోనప్ప


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 9: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిని హైదరాబాద్‌లో సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనప్ప కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకవచ్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక

రెబ్బెన, మార్చి 9: బిహార్‌లో ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించే జూనియర్ జాతీయ స్థాయి అండర్-19 బాలుర బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు గోలేటి క్రీడాకారుడు సాయి చరణ్ ఎంపికైనట్టు ఆదిలాబాద్ బాల్‌బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ఆర్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాయిచరణ్‌ను పలువురు అభినందించారు.

గాయపడ్డ వ్యక్తికి పరామర్శ

జైనూర్, మార్చి 9: రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు మేస్రాం అంబాజీరావ్‌నుఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మె ల్యే ఆత్రం సక్కు శనివారం పరామర్శించారు. కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, మాజీ సర్పంచులు మడావి భీంరావ్, మేస్రాం లక్ష్మణ్, జామ్ని ఉప సర్పంచ్ డోంగ్రే సమాధాన్, ఎంపీటీసీలు కుంర భగ్వంత్‌రావ్, పార్టీ అధ్యక్షుడు ఇంతీయాజ్‌లాల, నాయకులు పూసం మారు, సతీష్ ముండే, పర్శురాం, రహీం పాల్గొన్నారు.

కొత్త గనుల సాధనే ఏకైక లక్ష్యం

- ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

శ్రీరాంపూర్, మార్చి 9: కొత్త గనుల సాధనే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని ఏఐటీయూసీ అధ్యక్షుడు వి సీతారామయ్య అన్నారు. ఆర్కె 6 గనిలో శనివారం సమావేశం ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గుర్తింపు సంఘం సర్టిఫికెట్ రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొత్తగనులు లేకుంటే సింగరేణికి మనుగడ లేదన్నారు. మైనింగ్ స్టాఫ్ అన్‌ఫిట్ అయితే అదే కేటగిరీలో అదే ఉద్యోగాన్ని ఇప్పిస్తామన్నారు. సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఉద్యోగాలకు అన్ని కేటగిరీల కార్మికులు అర్హులయ్యేలా చూస్తామన్నారు. డిపెండెంట్ల ఉద్యోగాల వయస్సును 35 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వరకు పెంచే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టీబీజీకేఎస్ నాయకులు, మైనింగ్ స్టాఫ్ ఏఐటీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి నర్సయ్య, పిట్ కార్యదర్శి సంగం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

'ప్రమాదాలకు కార్మికులను బాధ్యులను చేయొద్దు'

శ్రీరాంపూర్, మార్చి 9: ప్రమాదాలకు కార్మికులను బాధ్యులను చేయొద్దని ఐఎన్టీ యూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంటీ డ్రైవర్లు అన్ని వాహనాలు నడిపితేనే ప్రమోషన్ ఇస్తామని యాజమాన్యం చెప్పడం, వాహనం డ్యామేజ్ అయితే స్వంత ఖర్చులతో చేయించాలనడం సరికాదని పేర్కొన్నారు. సీఎస్‌పీలలో కోల్ సాంప్లింగ్ మజ్దూర్లు సెల్‌ఫోన్లు వాడవద్దని చెప్పి, వాకీటాకీలు ఇవ్వకపోవడం ఏ మేరకు సమంజసమని ప్రశ్నించారు. గని ప్రమాదాల్లో గాయపడిన వారిని పూర్తి ట్రీట్‌మెంట్ అయ్యే వరకు ఇంటికి వెళ్ల వద్దనడంతో బాధి తుడి కుటుంబ సభ్యులు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్మికులు తమ సమస్యలను ఐఎన్టీయూసీకి తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు.



క్వార్టర్ల కోసం కౌన్సెలింగ్


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, మార్చి 9: శ్రీరాంపూర్‌లోని ప్రగతి మైదానంలో అధికారులు ఏరియాలో క్వార్టర్ల ఎక్స్ఛేంచ్ కోసం శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 119 మంది క్వార్టర్లు తీసుకున్నారు. అనంతరం వారికి అలాట్‌మెంట్ ఆర్డర్లు అందించారు. ఈ కార్యకరమంలో ఎస్‌ఓ టు జీఎం వి. పురుషోత్తమ రెడ్డి, ఇన్‌చార్జి ఏరియా ఇంజనీర్ డివిరావు, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎ. రాజేశ్వర్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్లు రాజేశ్వర్‌రావు, రాజు, సివిల్ ఏఈ గుండేరావు, సంక్షేమాధికారులు రణదీప్‌గౌడ్, సంతన్, పాల్ సృజన్, రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.